సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
98490 98674
నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

నేత్రపర్వం.. నిజరూప దర్శనం


నిజరూపంలో తిరుమల బాలాజీ

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్‌లోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో స్వామి బుధవారం నిజరూపంలో దర్శనమిచ్చారు. శ్రీవారికి అర్చకులు విశేష పూజలు చేశారు. దివ్య క్షేత్రం ట్రస్ట్ ప్రతినిధుల నేతృత్వంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

టీఎస్ సలహాదారు రమణాచారికి సత్కారం


రమణాచారిని సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు వ్యాసశర్మ

అగనంపూడి: తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సలహాదారు కె.రమణాచారిని అగనంపూడికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘం నాయకుడు ధర్మాల వ్యాసశర్మ సత్కరించారు. రమణాచారిని సినీ దర్శకుడు నాగుల కొండ నవకాంత్, వ్యాసశర్మ హైదరాబాద్‌లో కలిసి, ఉక్కు పరిరక్షణ ఉద్యమానికి సంఘీభావం తెలపాలని కోరారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్రప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

గాజువాక: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై బీజేపీ కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆ పార్టీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు కోరారు. పాతకర్ణవానిపాలెంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ నెల 20న నియోజకవర్గ కార్యకర్తలు, మండల అధ్యక్షులు, బూత్ కమిటీల అధ్యక్షులు, శక్తికేంద్ర ప్రముఖులతో సమావేశం నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి హాజరు కానున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పొలిమేర శ్రీనివాస్, రోహిణి, జీలకర్ర భువనేశ్వరి, బొండా ఎల్లాజీ రావు, సోంబాబు తదితరులు పాల్గొన్నారు

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- అందుకే ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలి
- ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలి
- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంపై స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికీ ప్రాధాన్యం ఇస్తూ సాగుతున్న పాలన దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోందన్నారు. దీనిపై మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

అందరికీ సమన్యాయం

అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు, కుల మతాలకు సీఎం జగన్ సమన్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలన్నారు. గృహ సారథులు, కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

నేడు యారాడ సచివాలయ పరిధిలో..

నియోజకవర్గ పరిధిలోని 97 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గురువారం యారాడ సచివాలయ పరిధిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నామని వివరించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, ఉరుకూటి చందు, మహ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, రాజాన రామారావు, పార్టీ మండల అధ్యక్షులు ధర్మాల శ్రీను, రాజాన వెంకటరావు, బొడ్డ గోవింద్, క్లస్టర్-4 ఇన్‌చార్జి వాడపల్లి రామచంద్ర రాజు, నాయకులు పల్లా చినతల్లి, మార్టుపూడి పరదేశి, బోగాది సన్నీ, మహేశ్వరరెడ్డి, యువశ్రీ, మాటూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నడుపూరు హైస్కూల్లో 'డైనింగ్ హాల్'కు భూమి పూజ

ఎల్ అండ్ టీ సౌజన్యంతో నిర్మాణం


భూమి పూజ చేస్తున్న ఎల్ అండ్ టీ జనరల్ మేనేజర్ ఏకే శ్రీవాత్సవ

పెదగంట్యాడ: విద్యా రంగంలో మౌలిక మార్పులే దేశ ప్రగతికి సోపానాలని ఎల్ అండ్ టీ జనరల్ మేనేజర్ ఏకే శ్రీవాత్సవ అన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం ఎల్ అండ్ టీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు కేటాయిస్తోందని చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.60 లక్షల నిధులు కేటాయించామని వివరించారు. నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.35 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్ పనులకు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పనులను మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ఒకేసారి 800 మంది విద్యార్థులు కూర్చుని భోజనాలు చేసే విధంగా ఈ నిర్మాణం ఉంటుందన్నారు.

గ్రంథాలయ ప్రారంభం

పాఠశాలలో ఎల్ అండ్ టీ ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. దీనికి అవసరమైన ఫర్నిచర్, రూ.7లక్షలతో వెయ్యికి పైగా పుస్తకాలను సమకూర్చారు. విద్యార్థులకు సౌకర్యం కోసం డ్యూయల్ డెస్క్‌లను మొదటి విడతగా 60 అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రదర్శించిన వివిధ రకాల పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎల్ అండ్ టీ అదనపు జనరల్ మేనేజర్లు రాజశేఖర్, చందన్ మాంజీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎల్ అండ్ టీ ప్రతినిధి రామకొండలరావు, పాఠశాల హెచ్ఎం రాచకొండ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మంగమ్మ, నారాయణరావు, రమేష్, అప్పలరాజు పాల్గొన్నారు.

'సృష్టి' విద్యార్థుల ప్రతిభ

జాతీయ స్థాయి 'స్కిల్ ట్యాంక్' పోటీల్లో గోల్డెన్ టికెట్ కైవసం



గోల్డెన్ టికెట్ అందుకుంటున్న సృష్టి పాఠశాల విద్యార్థులు

ఉక్కునగరం: ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి స్కిల్ ట్యాంక్ పోటీల్లో ఉక్కునగరం సృష్టి వరల్డ్ పాఠశాల విద్యార్థులు గోల్డెన్ టికెట్ కైవసం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రాథమిక స్థాయి పోటీల అనంతరం ఎంపికైన 42 పాఠశాలల విద్యార్థులకు బెంగళూరులో ఈ నెల 4న స్కిల్ టైటాన్స్ సీజన్ 1 జోనల్ స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సృష్టి విద్యార్థులు మాన్యశ్రీ (10వ తరగతి), సిద్ధార్థ (8వ తరగతి), వృషభ్ సోనావానే (5వ తరగతి) అద్భుత ప్రతిభతో గోల్డెన్ టికెట్ సాధించారు. భారత దేశంలో ప్రాచీన కాలం నుంచి వస్తున్న చిరుధాన్యాల ఉపయోగాన్ని మళ్లీ ప్రోత్సహించేలా చేయడం అనే అంశంపై ఇచ్చిన ప్రెజెంటేషన్ వారికి ఈ విజయాన్ని అందించిది. ఈ నెల 18న జరిగే ఫైనల్ పోటీలకు ఈ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పి.సుశీలారాణి, ఈడీ మేఘన కంభం, క్రియేటివ్ హెడ్ రాధా శ్రీనివాస్ విజేతలను అభినందించారు.

ఉక్కు పరిరక్షణ ఉద్యమానికి సంఘీభావం


పెదగంట్యాడ జంక్షన్‌లో డీవీఆర్ యూనియన్ చేపట్టిన దీక్ష శిబిరం వద్ద ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక: విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని కోరుతూ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా చేపట్టిన నిరసనకు వివిధ సంఘాలు, పార్టీలు సంఘీభావం తెలిపాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో వివిధ రూపాల్లో నిరసనలను నిర్వహించాయి.

- కాంగ్రెస్‌పార్టీ గాజువాక నాయకులు నల్లబ్యాడ్జీలను ధరించి పాతగాజువాక జంక్షన్‌లో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మొండి పట్టుదలను వీడి స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కూర్మన్నపాలెంలోని దీక్ష శిబిరానికి తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొంప గోవిందరాజు, నాయకులు పి.రాకేష్‌రెడ్డి, గవర వెంకట రమణారావు, సోడాదాసు సుధాకర్, కె.చినబాబు, అస్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.
- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గాజువాకలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఎం.శశికుమార్, శ్రావణి, వినయ్, మహేష్, శ్యామ్, అప్పలరాజు పాల్గొన్నారు.
- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన నిర్వహించారు. గాజువాకలోని వివిధ విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఆందోళనకు దిగిన నాయకులను గాజువాక పోలీసు లు అరెస్టు చేసి కొద్దిసేపటి తరువాత విడుదల చేశారు.

12 గంటల నిరవధిక దీక్ష విజయవంతం

పెదగంట్యాడ: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరం చేయకుండా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు.


కూర్మన్నపాలెంలో శిబిరం వద్ద యూనియన్ ఆఫ్ స్టీల్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఉక్కు ఉద్యమంపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్లు, నాయకులు

విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం డెమొక్రటిక్ విశాఖ రిపబ్లిక్ స్టీల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పెదగంట్యాడ జంక్షన్‌లో బుధవారం నిర్వహించిన 12 గంటల నిరవధిక దీక్ష విజయవంతమైంది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, చింతలపూడి వెంకట్రామయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు దల్లి గోవింద్, ఉరుకూటి చందు, మహ్మద్ ఇమ్రాన్, గంధం శ్రీనివాస రావు తదితరులు సందర్శించి, దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చర్చలు జరుపుతున్నారని తెలిపారు. 2024లో సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం అందజేసి దీక్ష విరమింపజేశారు. దీక్ష శిబిరం వద్ద చిన్నారులు ప్రదర్శించిన నాటిక ఆలోచింపజేసింది. యూనియన్ ప్రధాన కార్యదర్శి ధర్మాల వెంకట రమణారెడ్డి, యూనియన్ అధ్యక్షుడు గళ్లా శంకర్ సాయిరాం, పేర్ల నూకరాజు, తిప్పల గురునాథ్‌రెడ్డి, పులి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు


అరెస్టయిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

డీసీపీ-2 ఆనందరెడ్డి


స్టీల్‌ప్లాంట్ స్టేషన్‌లో మొక్కలు నాటుతున్న డీసీపీ ఆనందరెడ్డి

ఉక్కునగరం: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని నగర డీసీపీ-2 కె.ఆనందరెడ్డి అన్నారు. స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలుష్య నివారణకు మొక్కలను పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తున్న స్టీల్‌ప్లాంట్ యాజమాన్యాన్ని అభినందించారు. స్టీల్‌ప్లాంట్ సీపీ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఆగ్రోఫారెస్ట్ విభాగం సహకారంతో స్టేషన్ ఆవరణ, చుట్టుపక్కల సుమారు 300 పండ్ల మొక్కలు నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ సీజీఎం జి.గాంధీ, టౌన్ అడ్మిన్ జీఎం వై.చంద్రశేఖర్, సౌత్ ఏసీపీ టి.త్రినాథ్, వెస్ట్ ఏసీపీ ఎ.నర్సింహమూర్తి, హార్బర్ ఏసీపీ మోజెస్ పాల్, ట్రాఫిక్ ఏసీపీ జి.రాజీవ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ జి.ఉమామహేశ్వర రావు పాల్గొని మొక్కలు నాటారు.

దృష్టిలోపం ఉన్న బాలుడికి ప్రత్యేక ట్యాబ్


దివ్యాంగ విద్యార్థికి ట్యాబ్ అందిస్తున్న హెచ్ఎం కృష్ణారావు

అగనంపూడి: వినికిడి, దృష్టి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ట్యాబ్‌ను ప్రభుత్వం అందించడం వల్ల విద్యాబోధన సులభం అవుతుందని పెదముషిడివాడ హైస్కూల్ హెచ్ఎం కె.కృష్ణ అన్నారు. పెదముషిడివాడ పాఠశాలలో వినికిడి లోపం ఉన్న విద్యార్థి నవదీప్‌నాయుడుకు ఈ ట్యాబ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను దృష్టిలో పెట్టుకుని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక యాప్ రూపొందించి, పాఠ్యాంశాలు పొందుపర్చడం వల్ల విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోగలరన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయుడు ఎస్.ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 86వ వార్డు బాలాజీనగర్‌లో సుమారు రూ.19.50 లక్షల జీవీఎంసీ నిధులతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అలాగే అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. వార్డు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు, 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు వెలుగుల పరశురాముడు, జేసీఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, యోహాను, మాటూరి శ్రీనివాసరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కార్తీక మాసోత్సవాల కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

పెదగంట్యాడ: జీవీఎంసీ 75వ వార్డు పరిధిలోని నెల్లిముక్కు రామాలయం పక్కనున్న గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు ఉత్సవాల కరపత్రాన్ని ఆలయ ఆవరణలో కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పులి వెంకటరమణారెడ్డి, ముద్దుర్తి శ్రీరామ్మూర్తి, కణితి అప్పలరాజు, దొమ్మేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భెల్ గేటు సమస్యపై సీఎండీకి వినతి


సీఎండీకి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ జీవీఎల్

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం వైపు గల భెల్ గేటు సమస్యపై నూతన సీఎండీ కె.సదాశివ మూర్తికి ఎంపీ జీవీఎల్ నర్సింహారావు వినతి పత్రం అందజేశారు. తుంగ్లాం, జగ్గరాజుపేట, చుక్కవానిపాలెం, ఫకీర్‌తక్యా, సిద్ధార్థనగర్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు సౌకర్యార్థం గేటు తెరవడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా సంస్థ నుంచి ఆటోలు, అంబులెన్స్‌లు, ఇతర వాహనాలను యాజమాన్యం అనుమతించడం లేదని సీఎండీకి తెలిపారు.ప్లాంట్ కోసం వందలాది ఎకరాలు ఇచ్చిన తుంగ్లాం ప్రజలకు సంస్థ జాతీయ భద్రత అనే కారణాన్ని చూపి గేటు తెరవకపోవడం బాధాకరమన్నారు. గేటు అంశంపై భెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని, గేటు తెరిపించేందుకు ఆదేశాలు ఇవ్వాలనికోరారు. సీఎండీ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.

యువత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి


ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపుతూ ఏర్పాటు చేసిన స్టాల్

గాజువాక: యువతలో సృజనాత్మకతను పెంపొందించేందుకు విజ్ఞాన సదస్సులు దోహదం చేస్తాయని టీఎస్సార్, టీబీకే కళాశాల చైర్మన్ టి.బలరామకృష్ణ అన్నారు. కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన స్పెండర్ - 2కె23 ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్, ప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకున్నాయి. వివిధ సామాజికాంశాలపై విద్యార్థులు ఫ్లాష్‌మాబ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విష్ణువర్ధన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి బుధవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అదిష్టింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

మానసిక ఒత్తిడే సమస్యలకు కారణం

మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ సాయిలక్ష్మి



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ సాయిలక్ష్మి

సబ్బవరం: మానసిక ఒత్తిడే మనం ఎదుర్కొనే అన్ని సమస్యలకు మూలకారణం అవుతోందని ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ సాయిలక్ష్మి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం 'మేము ఉన్నాం-ఏ సమస్యకైనా పరిష్కారం ఉంది' అనే అంశంపై విద్యార్థులకు జిల్లా మెంటల్ హెల్త్ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించాయి. ఈ సందర్భంగా డాక్టర్ సాయిలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ఎదుర్కొంటున్న సమస్యలకు గల కారణాలను, పరిష్కార మార్గాలను వివరించారు. 20 ఏళ్ల లోపు యువతీ యువకులు ఇటీవల కాలంలో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని చెప్పారు. సమస్యకు కారణం ఏంటో తెలుసుకుని కుటుంబ సభ్యులు,స్నేహితులు,బంధుమిత్రుల సహకారంతో సమస్యలను నుంచి బయట పడవచ్చన్నారు. మనుషుల మధ్య ఉండే సత్సంబంధాలు మానసిక ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి సీతాలక్ష్మి, మధులత, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి డాక్టర్ లెక్కల గణేష్,నివేదిత తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన


గురుకుల పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సీఐ

సింహాచలం/పెందుర్తి: ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహనతో ఉండాలని ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. సింహాచలంలోని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ బీసీ బాలుర గురుకుల పాఠశాలతో పాటు పెందుర్తి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ అశోక్ కుమార్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతీ విద్యార్థి తన వంతు బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను, నిబంధనలను వివరించాలని సూచించారు. ముఖ్యంగా వాహనాన్ని నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వాడకాన్ని నిషేధించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. జంక్షన్‌లలో ట్రాఫిక్ సిగ్నల్స్ చూడకుండా వాహనాన్ని నడిపితే సంభవించే ప్రమాదాలను తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో గోపాలపట్నం, పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐలు శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

25 నుంచి విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన

అల్లిపురం : విశాలాంధ్ర బుక్ హౌస్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక ప్రదర్శన ప్రచార పోస్టర్‌ను నగర శాంతి భద్రతల డీసీపీ-1 కె. శ్రీనివాసరావు ఆవిష్కరించారు. బుధవారం సాయంత్రం పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన విశాలాంధ్ర బుక్ హౌస్ ప్రతినిధులు పీఏ రాజు, అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, సభ్యులు సీఎస్ క్షేత్రపాల్‌రెడ్డి, శ్యాంసుందర్ తదితరులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బహిరంగ హెచ్చరిక ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన 1) శ్రీ గవిని వెంకట సత్యనారాయణ 2) గండి సి.హెచ్. శ్రీనివాసరావు 3) శ్రీ జగ్గుమంత్రి వెంకట అప్పలరామారావు 4) శ్రీ అబ్బూరి గంగాధరరావు 5. శ్రీ దొండపాటి శ్రీనివాసరావు గార్లకు చెందిన విశాఖపట్నం జిల్లా గాజువాక మండలం జగ్గరాజుపేట గ్రామంలో గల సర్వే నెం. 72/5లో పట్టా నెం. 282గా పేర్కొన్న పంచాయతీ అప్రూవల్ లే-అవుట్‌లో గల ప్లాటు నెం. 28, ప్లాట్ నెం. 10,20, ప్లాటు నెం. 40, ప్లాటునెం 48, 38గా గల ప్లాటులను క్రయదస్తావేజుల ద్వారా అనగా Doc No. 1) 4563/2004 2) 3917/1977 3) 5534 / 2021 మరియు 4) 2930/2005 మరియు 5) 958/2006 ద్వారా కొనుగోలు చేసి నా క్లయింటులకు చెందిన వారి వారి యొక్క హక్కు అనుభవము మరియు వారి వారి యొక్క ఆధీనములో గల ప్లాట్లులో ప్రహరీ గోడలు (Foundation level South Gate) నిర్మించుకొని ఉండగా నా క్లయింట్లుకు చెందిన పైన ఉదహరించిన ప్లాట్లు గల సర్వే నెం. 72/5లో చేరియున్న భూమిపై 1. శ్రీమతి పంచదార్ల వరదేశమ్మ 2. శ్రీ పంచదార్ల శ్రీను 3. శ్రీ పంచదార్ల గోవిందరావు 4. శ్రీ పంచదార్ల ప్రకాశ్ 5. శ్రీ పంచదార్ల దుర్గాప్రసాద్ 6. శ్రీమతి గొలగాన మంగమ్మ 7. శ్రీమతి రామలమ్మ మరియు 8. శ్రీమతి కోన బిందు మాధవి అను వ్యక్తులు నా క్లయింట్లుకు చెందిన ప్లాట్లు గల పంచాయతీ అప్రూవల్ గల భూమిని వారికి వారసత్వపు ఆస్తిగా చూపించి, పంచదార్ల వినయ్‌కుమార్ అనే వ్యక్తి పేరున తేది 25-02-2023న Doc No. 1420/2023 అను Registered General Power of Attorney సృష్టించి దాని ద్వారా ఇతరులకు అమ్మజూపుటకు ప్రయత్నములు చేయుచున్నారని తెలియ వచ్చినది. సదరు General Power of Attorney Doc లో పేర్కొన్న ఆస్తిని వారికి వారసత్వ రీత్యా లేటు శ్రీ పంచదార్ల అప్పారావు గారి వద్ద నుండి సంక్రమించినది అని పేర్కొనియున్నారు. ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న శ్రీమతి పంచదార్ల వరదేశమ్మ గార్కి భర్త అయిన శ్రీ లేటు పంచదార్ల అప్పారావు గారికి తేది. 18-02-1972న Doc No. 909/1972 Registered Sale deed ద్వారా సంక్రమించిన జగ్గరాజుపేట గ్రామము, 72/5 లోగల 50 సెంట్లు విస్తీర్ణ భూమిని సదరు పంచదార్ల అప్పారావు పంచాయతీ అప్రూవల్ ద్వారా లే-అవుట్‌ను వేసి ఆ లే-అవుట్ నందు రోడ్లులకు పోనుపోయిన స్థలము పోను మిగిలిన స్థలమును ప్లాట్లుగా విభజించి సదరు ప్లాట్లులకు Sale deed No. 1) 3917/1977, 2) 3918/1977, 3) 3919/1977 ద్వారా విక్రయించియున్నారు. ఆ విషయములను మరుగుపెట్టి Doc No. 909/1972 లో పేర్కొన్న ఆస్తిని వారి యొక్క వారసత్వ ఆస్తిగా చెప్పుకొనుచూ క్రయవిక్రయములు చేయుటకు ప్రయత్న ములు చేయుచున్నారు. కావున లోకులెవ్వరూ ఆస్తి క్రయవ్యవహారాలు జరపరాదనియు మరియు అట్లు చేసిన యెడల వారు చట్టరీత్యా నా క్లయింట్లు తీసుకోబోయే చర్యలకు బాధ్యులు అవుదురు అని ఈ హెచ్చరిక ద్వారా తెలియజేయడమైనది.

SANAPATI ESWARA RAO, Advocate
Uravasi Jn., Kancharapalem Main Road,
Visakhapatnam, Cell: 9441595993

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
గాజువాక
7997958388, 9912440606



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
గాజువాక
9912222749, 9705347420
Office mail : sakshiadvtvsp@gmail.com